క్లుప్తంగా

30న వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలు

న్యూశాయంపేట: హనుమకొండ శాంతి సంఘం ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు డాక్టర్ అనీస్ సిద్దీఖీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ యూనివర్సిటీలోని బాటనీ డిపార్ట్‌మెంట్ ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమవుతాయన్నారు. తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లిష్ భాషల్లో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను 7981623668, 9014836198 నంబర్లకు ఫోన్ చేసి అందించాలని సూచించారు.

ఎమ్మెల్యేను కలిసిన మున్నూరుకాపు నేతలు



హన్మకొండ: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని మున్నూరు కాపు సంఘం నాయకులు సోమవారం హనుమకొండలోని స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. 59వ డివిజన్ కార్యదర్శి తేళ్ళ కిశోర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు తేళ్ళ సుగుణ, నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

దుప్పట్ల పంపిణీ



హసన్‌పర్తి: 65వ డివిజన్ దేవన్నపేటలో నిరుపేదలకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

నర్సింహమూర్తికి డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ భౌతిక శాస్త్ర విభాగం పరిశోధకుడు మోర నర్సింహమూర్తికి యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. స్టడీస్ ఇన్ సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ప్యూర్ అండ్ డోప్డ్ జింక్ ఆక్సైడ్ థిన్ ఫిల్మ్స్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి గాను ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఆ విభాగం ప్రొఫెసర్ సీజే శ్రీలత పర్యవేక్షణలో నర్సింహామూర్తి పీహెచ్‌డీ పూర్తిచేశారు.

నేడు దత్త జయంతి

హన్మకొండ కల్చరల్: మార్గశిరమాసం పౌర్ణమి దత్తాత్రేయస్వామి జయంతిని పురస్కరించుకుని మంగళవారం వరంగల్ ములుగురోడ్‌లోని శ్రీగణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో దత్తజయంతిని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని దత్త క్షేత్రం ట్రస్టు చైర్మన్ వైవీ వామనరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 9 గంటలకు దత్తహోమం, భక్తులచే దత్తాత్రేయ ఉత్సవమూర్తికి తైలంతో అభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు అర్చకులచే సుగంధ ద్రవ్యాలతో తైలాభిషేకం, ఆవుపాలతో అభిషేకం, అలంకరణ, మహాహారతి, భక్తులకు అన్నప్రసాదాల వితరణ ఉంటుందని, భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఘనంగా పంబారట్టు ఉత్సవం



ఉత్సవంలో అయ్యప్ప మాలధారులు

కమలాపూర్ : మండల కేంద్రంలో శ్రీధర్మశాస్త్ర సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప స్వామి పంబారట్టు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో గణపతి హోమం నిర్వహించిన అనంతరం అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహాన్ని పుర వీధుల్లో ఊరేగిస్తూ పెద్ద చెరువు వద్దకు చేరుకున్నారు. అక్కడ అయ్యప్ప స్వామి వారికి చక్రస్నానం చేయించి శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. గురుస్వామి ఇందుర్తి జానకీ రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు, ఆలయ కమిటీ చైర్మన్ నేరెళ్ల అశోక్, గురుస్వాములు, అయ్యప్ప మాలాధారులు, తదితరులు పాల్గొన్నారు.

లోక రక్షకుడు యేసు



కాజీపేట రూరల్: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నాయిని, రెవరెండ్ కురియన్

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం నుంచే గ్రేటర్ పరిధిలోని అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. లోక రక్షకుడు యేసుక్రీస్తు జననాన్ని గుర్తు చేస్తూ పాస్టర్లు, మత గురువులు దైవ సందేశాన్ని అందించారు. చర్చిల్లో క్రీస్తు పాటలు పాడుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ సందర్భంగా చర్చీలన్నీ విద్యుత్‌దీపాలతో సుందరంగా అలంకరించారు. హనుమకొండ సెంటినరీ బాప్టిస్ట్, కాజీపేట, వరంగల్ లేబర్ కాలనీలోని సీబీసీ, శంభునిపేట తదితర చర్చిల్లో రాజకీయ ప్రముఖులు, అధికారులు తదితరులు పాల్గొని కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



వరంగల్ సీబీసీ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



కాజీపేట: కార్మెల్ బాప్టిస్టు చర్చిలో..



కాజీపేట: ప్రార్థన చేస్తున్న వినయ్‌భాస్కర్



ఫాతిమానగర్ మానసిక దివ్యాంగుల కేంద్రంలో..



మడికొండ: కేక్ కట్ చేస్తున్న ఎస్సై రాజబాబు



విద్యారణ్యపురి: భీమారంలో..



గీతాలు ఆలపిస్తూ..



సెల్ఫీ తీసుకుంటున్న మహిళలు









హనుమకొండ సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో..







హనుమకొండ సెంటినరీ బాప్టిస్టు చర్చిలో ప్రార్థనలు చేస్తున్న ఎంపీ దయాకర్, జెడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, ఎమ్మెల్యే నాయిని, మాజీ ఎంపీ రాజయ్య తదితరులు



ఖిలా వరంగల్: పడమరకోటలో..





వరంగల్ సీబీసీ చర్చిలో చిన్నారి, యువతి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి కొండా సురేఖ

ఖిలా వరంగల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దే వాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఖిలావరంగల్ కోట, రంగశాయిపేట, శంభునిపేట, శివనగర్‌లోని తెలుగు బాపిస్ట్ చర్చిల్లో మంత్రి కొండా సురేఖ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ యేసు జననం సందర్భంగా క్రిస్మస్ పండుగను నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. అనంతరం కోటలోని అమరవీరుల స్థూ పానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కా ర్యక్రమంలో శామంతుల శ్రీనివాస్, సంగరబోయిన చందర్, గజ్జెల శ్యామ్, సారంగపాణి, మతపెద్దలు, తదితరులు పాల్గొన్నారు. అలాగే పడమరకోట తెలుగు బాపిస్ట్ చర్చిలో కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

మామునూరు: మంత్రి కొండా సురేఖను సోమవారం సామాజిక కార్యకర్త ఎండీ ఫసీ మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రిని కలిసిన ఉద్యోగ సంఘాల నాయకులు

కాజీపేట: రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా నాయకులతో పాటు టీఎన్జీవోస్ హనుమకొండ జిల్లా నాయకులు సోమవారం వేర్వేరుగా కలిసి అభినందనలు తెలిపారు. వరంగల్ జిల్లా కో–ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు, జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్‌లతో కలిసి ఉద్యోగ సంఘాల నాయకులు మంత్రికి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నేటి ర్యాలీని విజయవంతం చేయాలి

మడికొండ: సీపీఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు హనుమకొండలోని వేయి స్తంభాల ఆలయం నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని గ్రామశాఖ కార్యదర్శి కోరపల్లి జ్యోతి పిలుపు నిచ్చారు. సోమవారం మడికొండలో నిర్వహించిన సమావేశంలో జ్యోతి మాట్లాడారు. పేదలకు కొత్త ప్రభుత్వం ఇళ్ల పట్టాలిచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగారపు మాధవి, దువ్వ కనకలక్ష్మి, కోరపల్లి రమాదేవి, చల్ల సంధ్య, గంగారపు రజిత, దువ్వ మమత, లావణ్య, పొట్లబత్తిని స్వాతి, బైరి సారమ్మ, ఎండీ జనాబీ, పొట్లబత్తిని స్రవంతి, ఎండీ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

న్యూశాయంపేట: 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు(నేడు)మంగళవారం ఘనంగా జరుపుకోనున్నట్లు హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ, ప్రజాసంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.



కరపత్రం అందజేస్తున్న మహిళా నాయకురాలు

'రేవూరి'ని కలిసిన ఐద్వా నాయకులు

హన్మకొండ:పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని ఐద్వా నాయకులు కలిశారు. సోమవారం హనుమకొండలోని స్వగృహంలో ఐద్వా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు ఆర్.జయశ్రీ, సహాయ కార్యదర్శి ఎం.రమాదేవి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

యేసు మార్గం అనుసరణీయం

వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

హసన్‌పర్తి: యేసు మార్గం అనుసరణీయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని సోమవారం వంగపహాడ్‌లోని పునరుత్థాన బాప్టిస్ట్ చర్చి, పెగడపల్లి చర్చిల్లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లోక రక్షకుడు యేసు అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను పాస్టర్లు, క్రైస్తవులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్‌నర్సింహారెడ్డి, పొన్నాల రఘు, గడ్డం శివరాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని సీతంపేట, భీమారం, కోమటిపల్లి, ఎల్లాపురం, సిద్ధాపురం, అర్వపల్లి, మల్లారెడ్డిపల్లి,నాగారం, ముచ్చర్ల, గుండ్లసింగారం,గోపాలపురం, దేవన్నపేట, అన్నాసాగరం తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న క్రైస్తవులు

పేరుకుపోయిన చెత్తను తొలగించరూ..

కాశిబుగ్గ: గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ లక్ష్మిగణపతి కాలనీ రోడ్డు నంబర్ 2లో డ్రెయినేజీలో చెత్త, చెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తుందని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ స్థానిక సమస్యలు అధికారులు, కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి డ్రెయినేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.



లక్ష్మీగణపతి కాలనీలో పేరుకుపోయిన చెత్త

మానసిక వ్యాధిగ్రస్తుడిని చేరదీసిన యాకూబీ

కాజీపేట: కాజీపేట నిట్ ఎదుట మానసిక వ్యాధితో బాధపడుతున్న ఓ వ్యక్తిని సహృదయ అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు ఎండీ యాకూబీ గుర్తించి సోమవారం ఆశ్రమానికి చేర్చారు. రెండు రోజులుగా మతిస్థిమితం లేకుండా రహదారులపై తిరుగుతూ చలికి వణికిపోతున్న పశ్చిమ బెంగాల్ వాసి కాప్ దిల్ (45) అనే వ్యక్తిని తమ వాహనంలో ఆశ్రమానికి తీసుకెళ్లి పెరిగిన వెంట్రుకలు, గడ్డం తీయించి చక్కగా స్నానం చేయించారు. ఆశ్రమ వైద్యుల సహకారంతో చికిత్స చేయించి మందులను ఇప్పించారు. రహదారి పక్కన పడి ఉన్న వ్యక్తికి ఆశ్రయం కల్పించిన యాకుబీని స్థానికులు అభినందించారు.



కాప్ దిల్‌కు కటింగ్ చేస్తున్న యాకూబీ



ఆశ్రమంలో చేరిన తర్వాత..

క్రీడాకారులకు సన్మానం

న్యూశాయంపేట: వరంగల్ నగరంలోని 43వ డివిజన్ రాంగోపాల్‌పూర్ గ్రామానికి చెందిన దోమ మధుమతి, రంగశాయిపేటకు చెందిన బోగోజు దేవిక సౌత్‌జోన్ చెస్ పోటీలకు ఎంపికయ్యారు. సోమవారం రాంగోపాల్‌పూర్ గ్రామానికి చెందిన డీఎస్పీ (పిటీసి) మన్నే భిక్షపతి, యాదాల భాస్కర్, యాదల జగపతి, జోరిక సదానందం, తుంగ రమేశ్‌లు ఇద్దరు క్రీడాకారిణీలకు ఆర్థిక సాయాన్ని అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ గోగు నారాయణ, శ్రవణ్, యాదాల రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మచ్చలేని నాయకుడు వాజ్‌పేయి

బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ

హన్మకొండ: మచ్చలేని నాయకుడు మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్‌పేయి అని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. సోమవారం హనుమకొండ దీన్‌దయాల్ నగర్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో వాజ్‌పేయి జయంతిని ఘనంగా జరిపారు. ముందుగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల భరత్ గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ విజయరామారావు, మాజీ మేయర్ డాక్టర్ టి.రాజేశ్వర్ రావు, నాయకులు డాక్టర్. పి.విజయ్ చందర్ రెడ్డి, కొలను సంతోష్ రెడ్డి, దేశినీ సదానందం గౌడ్, పాశికంటి రాజేంద్ర ప్రసాద్, జన్ను మధు, మందాడి శ్యాంసుందర్ రెడ్డి, తోపుచేర్ల మధుసూదన్ రావు, నర్మెట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే 10వ డివిజన్ అధ్యక్షుడు ఎడెల్లి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో మచిలీబజార్‌లో వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు.

కాజీపేటలో..

కాజీపేట: వాజ్‌పేయి జయంతిని కాజీపేట చౌరస్తాలో సోమవారం బీజేపీ కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా కార్యకర్తలతో కలిసి వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి డాక్టర్ గుండె విజయరామారావు, జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే హనుమకొండ జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ సొసైటీలో సోమవారం వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు ప్రారంభించారు.



సమావేశంలో పాల్గొన్న రావు పద్మ, తదితరులు

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్‌పేయి జయంతిని హసన్‌పర్తి మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శివకుమార్, బీజేపీ వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మేకల హరిశంకర్, మట్టెడ సుమన్, వేల్పుల చిన్న, నాయకులు సాయికిరణ్, శ్రీకాంత్, సాంబయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ రాజనీతిజ్ఞుడు..

ఖిలా వరంగల్: ఐక్యరాజ్య సమితిలో భారతజాతి ఔన్నత్యాన్ని చాటి చెప్పిన నిస్వార్థ రాజనీతిజ్ఞుడు మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజ్‌పేయినని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. సోమవారం వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద రాజేష్ ఉపాధ్యాయ, ముత్తినేని శ్రీనివాస్, జపాట వీరన్న ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదాసు రాజు, చిరువేరు రాజేంద్ర ప్రసాద్, శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశిబుగ్గలో..

కాశిబుగ్గ: దేశ రాజకీయాల్లో మచ్చలేని నాయకుడు వాజ్‌పేయి అని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ, సముద్రాల పరమేశ్వర్‌లు అన్నారు. సోమవారం కాశిబుగ్గ జంక్షన్‌లో వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సిద్దోజు శ్రీనివాస్, గుర్రపు సత్యానారయణ, మేరుగు ప్రకాష్, గడల కుమార్, మార్టిన్ లూథర్, నాగవెల్లి సునీల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రెడ్ క్రాస్‌లో రక్తదానం చేస్తున్న ధర్మారావు



ఖిలా వరంగల్: పండ్లు పంపిణీ చేస్తున్న ప్రదీప్‌రావు

ఆదర్శవంతుడు వాజ్‌పేయి

కరీమాబాద్: భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారి వాజ్‌పేయి ఆదర్శవంతుడని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కుసుమ సతీష్‌బాబు అన్నారు. ఉర్సు కరీమాబాద్‌లో సోమవారం వాజ్‌పేయి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాచర్ల దీనదయాళ్, చిన్నారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాముడి పూజిత అక్షింతల అందజేత

హన్మకొండ కల్చరల్: అయోధ్య శ్రీరాముని పూజిత అక్షింతలు భారత దేశ వ్యాప్తంగా అన్ని పట్టణాలకు, గ్రామాలకు చేరివేసే కార్యక్రమంలో భాగంగా సోమవారం హనుమకొండ ఎక్సైజ్‌కాలనీ వేంకటేశ్వరాలయం నుంచి మేళతాళాలు, మంగళహారతులతో ఊరేగింపుగా తీసుకువచ్చి హౌసింగ్ బోర్డ్ శ్రీలక్ష్మినారాయణ స్వామి దేవాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మినారాయణస్వామి దేవాలయ అర్చకులు లక్ష్మినరసయ్య, ఆలయ కమిటీ సభ్యులు తోపు చెర్లకిషన్‌రావు, మహర్షి, కుసుమ జగదీష్, భక్తులు పాల్గొన్నారు.



అక్షింతలను తీసుకువస్తున్న భక్తులు